**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10-05-2018.**

## హత్య కేసులో నిందితునకు జీవిత ఖైదు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2015వ సంవత్సరంలో **క్రైం.నెం.256/2015 సెక్షన్ 302 ఐ.పి.సి** కేసులో నిందితుడైన గొల్లపల్లి రామారావు(36)కు ఈ రోజు అనగా ది.10.05.2018న 12వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు నిందితునకు జీవిత ఖైదు విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే..వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.20.10.2015వ తేదిన తెల్లవారు జామున 04.00 గంటలకు చనిపోయినటువంటి షేక్ ఖాన్ బాషా (36) అను అతనిని మల్లికార్జున పేటకు చెందిన గొల్లపల్లి రామారావు దసరాలలో చిల్లర కొట్టుల దగ్గర మామూళ్ళు వసూలు చేసే విషయంలో వచ్చిన గొడవను పురస్కరించుకుని రథం సెంటర్‌లో దారి కాచి దగ్గరలోని బడ్డికొట్టులోని షోడా శీసాతో తలపైకొట్టి ఆపై పగిలిన షోడా బుడ్డితో ముఖంపై విచక్షణారహితంగా పోడిచి గాయపరుచుల వలన ఖాన్ బాషా మృతిచెందడం జరిగింది. అంతట వెంటనే విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో జాయిన్ చేసి చికిత్స చేయించగా, డాక్టరు గారు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినారు. ఈ క్రమంలో షేక్ మస్తాన్ మృతుని తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఐ.గోపాలకృష్ణగారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన గొల్లపల్లి రామారావు(36)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గద్దం రాజేశ్వర రావు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, సి.ఎమ్.ఎస్ హెచ్.సి శ్రీ మూర్తి గారు, 14 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా వారిని విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 12వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ వేణుగోపాల రావు గారు, ఈ రోజు అనగా ది.10.05.2018న నిందితునకు జీవిత ఖైదును విధించడం జరిగింది.

---xx---